

కాలువ గట్టు ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని జేగురుపాడు పెద్దకాలువ గట్టు విద్యుత్ స్తంభాల వైర్లు చేతికి అందేంత ఎత్తులోనే ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారు. పొరపాటున విద్యుత్ వైర్ తగిలితే పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ వైర్లను సరిచేయాలని వారు కోరుతున్నారు.



చేతికందే విధంగా ఉన్న విద్యుత్ వైర్లు

రాజకీయ సర్వేల సందడి


- జల్లెడ పడుతున్న ప్రధాన పార్టీలు
- సిట్టింగులను వెంటాడుతున్న భయం
- ఆశావహుల్లోనూ తప్పని కలవరం
- పుట్టగొడుగుల్లా సర్వే ఏజెన్సీలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో అధికార వైసిపి పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షాలైన, టిడిపి, బిజెపిలు రహస్యంగా సర్వేలు చేపిస్తుండడంతో రాజకీయం వేడెక్కుతోంది. ప్రజల నాడి తెలుసుకునేందుకు ప్రధానంగా పల్లెలను, పట్టణాలను జల్లెడ పడుతున్నాయి. ఫోన్‌ల ద్వారా, రాత పూర్వక పద్దతుల్లో సర్వేలు జరుగుతున్నాయి. ఎన్నికలకు కేవలం 10 నెలలు మాత్రమే ఉండనే సంకేతాలు వినిపిస్తున్న నేపథ్యంలో మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా సిట్టింగ్‌లు తాము ఎక్కువన్నారు. ప్రత్యర్థి ఎవరు.. ఏ రీతిలో ముందుకు వెళ్లాలనే ప్రశ్నలతో ఏజెన్సీలను ఆరా తీస్తున్నారు. తాజాగా రాజమహేంద్రవరానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి ఎంఎల్‌ఏగా పోటీ చేసేందుకు సర్వే చేయించినట్టు తెలుస్తోంది. సర్వే ఫలితాలతో ఏకీభవించకపోవడంతో కొన్ని రోజులు అనంతరం మరోసారి సర్వే చేయమన్నట్టు సమాచారం. నగరంలో అధికార పార్టీకి చెందిన మరో ఆశావహునికి ఇదే అనుభవం ఎదురైందని తెలుస్తోంది. ప్రత్యర్థి ఇప్పటికే ఐ ప్యాక్ సంస్థ ద్వారా సర్వే చేయిస్తున్న విషయం విదితమే. ఆ ఫలితాలతో ఏకీభవించని నేతలు ప్రత్యేకంగా ఎవరికి వారే ఇతర ఏజెన్సీలను రంగంలోకి దింపి గెలుపోటములపై సర్వే చేయిస్తున్నారు. అదేవిధంగా గెలిచే నేతల గెలుపోటములను వచ్చిన పెడితే టికెట్ ఖాయం చేసుకునే పనిలో ఉంటున్నారు. ఆ పార్టీ అధిష్టానం సైతం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై రహస్యంగా సర్వే చేయిస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన, బిజెపి కీలక నేతలు సైతం అభ్యర్థుల కోసం వేట ప్రారంభించారు.

పుట్టగొడుగులుగా ఏజెన్సీలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో ఏజెన్సీలు పుట్టగొడుగులుగా వెలుస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒప్పందాలు చేసుకుని రంగంలో దిగుతున్నారు. జిల్లాల వారీగా యువతను ఈ పనిలో భాగం చేస్తున్నారు. సుమారు 30 ప్రశ్నల ప్రశ్నావళిని నింపాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ సర్వే పని తీరుపైనా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ రెండోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న విషయం విదితమే. అందులో ముఖ్యంగా తమ రేసు గుర్రాలను ఖరారు చేసుకునే పనిలో పడింది. రాష్ట్రంలో సుమారు పదుల సంఖ్యలో సిట్టింగ్‌లకు ప్రమాదం పొంచి ఉందని అధిష్టానం గతంలోనే సంకేతాలు పంపించిన విషయం విదితమే. మరో వైపు తెలుగుదేశం పార్టీ కూడా యువతకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఐదు సంస్థల ద్వారా ప్రతి మూడు నెలలకోసారి సర్వేలు చేయిస్తున్నారు. రెండు లేక మూడు ఏజెన్సీల నుంచి వచ్చే నివేదికలను పరస్పరం బేరీజు వేసుకుంటున్నారు. ఫోకస్ లేదు అనుకున్న ఎంఎల్‌ఏలను పిలిపించి సర్వే రిపోర్టులను వారికి అందిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇబ్బంది. ఏ మాత్రం పనికిరాని అనుకున్న అభ్యర్థులకు సంబంధించి వారిపట్ల మౌనంగా ఉంటున్నారు. ఒకవేళ ఉన్న విషయం సదరు అభ్యర్థులకు చెప్పేస్తే పార్టీ ఫిరాయించే అవకాశం లేదా పార్టీ నిలబెట్టే అభ్యర్థిని ఓటమి పాలు చేసే అవకాశాలు ఉండడంతో అధిష్టానాలు వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నాయి.



ఎంఎల్‌ఏలు, ఆశావహులను వెంటాడుతున్న భయం

తాజా పరిణామాలు సిట్టింగ్‌లతో పాటు ఆశావహులను కలవరానికి గురి చేస్తున్నాయి. ఎన్నికల్లో ఏయే వ్యూహాలు పాటిస్తే విజయ తీరాలకు చేరుతారో స్పష్టం చేస్తామని, గతంలో తన సంస్థ చేసిన సర్వేలు వచ్చిన ఫలితాలను వివరిస్తూ ఏజెన్సీల నిర్వాహకులు ఎంఎల్‌ఏలు చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. కాగా ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లాకు చెందిన ఎంఎల్‌ఏలు సర్వే ఏజెన్సీలపై ఒత్తిడి తెస్తున్నారు. 30 నుంచి 45 రోజుల్లో తమకు నివేదికలు ఇవ్వాలని డబ్బులు ఎంతైనా పర్వాలేదంటూ జిల్లాకు చెందిన ఎంఎల్‌ఏలు ఏజెన్సీలను కోరుతున్నారు. పూర్తిస్థాయిలో పల్లెలలైనా జల్లెడ పట్టి నివేదిక రూపొందించాలంటే కనీసం 60 రోజులు పడుతుందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. తాజాగా అధికార పార్టీ సంక్షేమ పథకాల వేగం పెంచింది. ప్రతిపక్ష టిడిపి తొలిదశ మేనిఫెస్టో ప్రకటించింది. దీంతో గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి కొంత మెరుగు పడినట్లు ఆయా పార్టీల ప్రతినిధులు భావిస్తున్నారు. ఇప్పుడు సర్వేలు చేసుకుంటే ఫలితం కొంత ఆశాజనకంగా ఉంటుందని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సర్వే ఏజెన్సీలకు మరింత ఊతం లభిస్తోంది.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- రాజమహేంద్రవరం కమిషనర్ దినేష్‌కుమార్
- స్ట్రీట్ స్కేపింగ్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగర సుందరీకరణ కార్యక్రమంలో చేపట్టిన స్ట్రీట్ స్కేపింగ్ పనులను రాజమహేంద్రవరం కమిషనర్ కె.దినేష్‌కుమార్ శనివారం తనిఖీచేశారు. పుష్కర్‌ఘాట్ నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు ప్రారంభించిన రోడ్డు విస్తరణ, తారు రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . వై.జంక్షన్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు స్ట్రీట్ స్కేపింగు పనులను రూ.5కోట్ల వ్యయంతో చేపట్టామన్నారు. నాణ్యత విషయంలో ఎటు వంటి లోపాలు లేకుండా ఉండాలన్నారు. బిటి రోడ్డు పనులను వర్షాలు రాక ముందు చేయాలని ఆదేశించారు. రోడ్డు డివైడర్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ సందీప్ తదితరులుపాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న కమిషనర్ దినేష్‌కుమార్

దోమల నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-నల్లజర్ల

దోమల నిర్మూలన అందరి బాధ్యత తాడేపల్లిగుడెం సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. దోమలవ్యాప్తిని నిర్మూలిద్దాం.. ప్రజారోగ్యాన్ని పరిరక్షిద్దాం... అంటూ మలేరియా నివారణ మాసోత్సవాలను పురస్కరించుకుని శనివారం వైద్య ఉద్యోగులు ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చీపురుగూడెం గ్రామంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఆయన ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమతెరలు వాడడం, ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవడం, ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించడం తప్పనిసరన్నారు. నీటి తొట్టెలను ప్రతీ వారంరోజులకొకసారి ఖాళీ చేసి తిరిగి నింపుకోవాలన్నారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాల్లో భాగంగా నీటి నిల్వలలో దోమలు అభివృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుటం, నీటినిల్వలు ఉండు ప్రదేశాల్లో 'అబేటు' స్ప్రే చేయాలని వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల అమలు సర్వే ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.



చీపురుగూడెంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న లక్ష్మణరావు

వ్యర్థ సేకరణకు బ్యాటరీ వాహనాల ప్రారంభం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలో వ్యర్థాలసేకరించే వాహనాలను వైసిపి రూరల్ కోఆర్డినేటర్, ఎపి పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ శనివారం ప్రారంభించారు. హిందూస్థాన్ యూనిలివర్ లిమిటెడ్, ప్రభాత్ వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్ట్ సౌజన్యంతో ధవళేశ్వరానికి ఈ వాహనాలు సమకూరాయి. చందన మాట్లాడుతూ ప్రజలకోసం ఈ వాహనాలు అందజేసిన రెండు కంపెనీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వాహనాలతో పాటు తడి చెత్త, పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ టిన్లు సమకూర్చింది కూడా ఈ కంపెనీలేనని తెలిపారు. ప్రజలు వీరికి సహకరించాలన్నారు. అలాగే పారిశుధ్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో హితకారిణి ట్రస్ట్ డైరెక్టర్ సరితా రాణి తదితరులు పాల్గొన్నారు.



వాహనాలను ప్రారంభిస్తున్న చందన నాగేశ్వర్



బస్ స్టాండ్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

బస్సు సర్వీసు పునరుద్ధరించాలని ధర్నా

ప్రజాశక్తి -నిడదవోలు

విద్యార్థులకు సౌకర్యంగా వున్న నిడదవోలు-దేవరపల్లి బస్సు సర్వీస్ను ఇటీవల రద్దు చేశారు. ఈ బస్సు సర్వీసు నిడదవోలు,పల్లంట్ల చుట్టూ పక్కల విద్యార్థులకు దేవరపల్లి కాలేజీకి వెళ్ళటానికి సౌకర్యంగా వుండేది. దీనితో పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించి బస్సు సర్వీసు పునరుద్ధరించాలని డిపో సూపరింటెండెంట్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వల రాంబాబు, గారపాటి ప్రసన్న కృష్ణ, మైత్రి.ఆనంద్ శ్రీను, శ్రీకర్ సాయి శంకర్, అనిల్ రఘు, వరుణ్ ఆకాష్, ప్రవీణ్ అమూల్య పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి-పెరవలి

విద్యుత్ కోత, లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో చిర్ర రాజు, నల్లి రమేష్, వెన్న సుధాకర్, బద్ద జాన్, జీడిగుంట వెంకటేశ్వర్లు, గొల్ల ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా 'జగనన్న ఆణిముత్యాలు'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలు,కళాశాలల్లో శనివారం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు, జ్ఞాపికలను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అందజేశారు.

రాజమహేంద్రవరం రూరల్ జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమం లో భాగంగా ధవలేశ్వరం గవర్నమెంట్ కళాశాలకు చెందిన ముత్యాలరావు ఇంటర్‌లో తూర్పుగోదావరి జిల్లాలో 1000 మార్కులకు గాను 960 మార్కులు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించారు. ఆ విద్యార్థికి రూ.50 వేల నగదు బహుమతి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవి లత అందజేశారెఉ. గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కె.రమేష్ బాబు ముత్యాలరావుకు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థిని బ్యూలా రాణి హెచ్ఇసి గ్రూప్ నుండి కాన్వెన్సీ లోనే అత్యధిక మార్కులు సాధించింది. విద్యార్థి రాణి, మరియు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ కె.రమేష్ బాబును చందన నాగేశ్వర్ సన్మానించారు. **కడియం** జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రథమ స్థానం పొందిన పి.హరీష్ నాగదుర్గ (560) కు రూ.3వేలు, ద్వితీయం పొందిన కె.ప్రియాంక (548)కు రూ.2వేలు, తృతీయం యం.ప్రజ్ఞా విక్టర్ (547) కు రూ.1000 జ్ఞాపికలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్పర్సన్ ఎస్.లక్ష్మి , స్కూల్ కమిటీ కార్యదర్శి జి.సత్యనారాయణ, వైసిపి నాయకులు శాఖ పట్టాభి, దొడ్డ బుజ్జి , ఆర్.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన సరిపల్లి రోహిత్, ద్వితీయ స్థానం సాధిదంచిన మల్లిపూడి ఆశ, తృతీయ స్థానంలోనిలిచిన చుక్క వీర త్రిపూర్ణ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్‌తో పాటు గదు ప్రోత్సాహకాలను గజ్జరం సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, హెచ్‌ఎం నెహ్రూజీ తదితరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా టెన్త్ పరీక్షా ఫలితాల్లో ఎండిబి శిరీష, జిఎస్ఎన్.ఉమా నరహరి, కెజివి.సురేంద్ర కుమార్ లు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరు రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000 నగదు బహుమతి గెలుచుకున్నారు. దీంతోపాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జాయిన్ అయిన ఎంపిసి, సిఇసి విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్ పంపిణీ చేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ మెండే వెంకటరావు, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, విద్యా కమిటీ చైర్మన్ సోమేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారణాసి విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం** స్థానిక పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పుష్పలత ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. సీతానగరం సర్పంచ్ కొండ్రపు ముత్యాలు హాజరయ్యారు. పదవతరగతిలో మొదటి మూడు స్థానాల్లో గెలుపొందిన విద్యార్థుల తల్లులను సర్పంచ్ సన్మానించారు. ఎంపిటిసి సభ్యుడు మట్ట శ్రీను, ఎస్‌ఎంసి చైర్మన్ బండారు సూర్య కుమారి విద్యార్థులను సన్మానించారు. మొదటి బహుమతి విద్యార్థిని యశ్విని సంధ్యా దేవి, రెండవ బహుమతి హారిక, మూడవ బహుమతి నాగదేవి లకు ధృవ పత్రాలు, మెమెంటోలు, నగదు అందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజేష్, సరళ, రాజేశ్వరి, విశాలాక్షి, శంకర్ రావు, బ్రహ్మాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **గోకవరం** మండల కేంద్రమైన గోకవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఎస్‌ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో పిఎంసి ఛైర్మన్ కనితి శ్రీనివాస సమక్షంలో టెన్త్ ఫలితాలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల సాధించిన విద్యార్థులకు నగదుతోపాటు ప్రశంస పత్రాలు అందజేశారు ముఖ్య అతిథులుగా ఎంపిపి సుంకర శ్రీవల్లి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు కర్రీ సూరారెడ్డి, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, ఎంపిటిసి సభ్యుడు తోలేటి రాంప్రసాద్, మాజీ ఎంపిటిసి సభ్యుడు పులపర్తి బుజ్జి చంద్ర తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు శాస్త్రి అన్నారు. చిట్యాల జెడ్‌పి పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పది ఫలితాల్లో ప్రథమ స్థానం నాబోతు లక్ష్మీ రజిత, ద్వితీయ స్థానం మాడుగుల రత్నకుమారి, తృతీయ స్థానం గొల్ల లావణ్యలు సాధించారు. వీరికి మెడల్, ప్రశంసాపత్రము, నగదు రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000 ఇచ్చి సత్కరించారు.అదేవిధంగా సైన్స్ లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చెప్పిన సైన్స్ టీచర్ రాఘవ్ కుమారి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూతంగి సరోజిని, పాఠశాల హెచ్‌ఎం శాస్త్రి ఎంపిటిసి సభ్యులు, ఎస్‌ఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



ధవళేశ్వరం ప్రభుత్వ కళాశాల్లో విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్



కడియంలో విద్యార్థులకు జ్ఞాపిక , నగదు లు అందజేస్తున్న గిరజాల బాబు.



సీతానగరంలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం



తాళ్లపూడిలో ..



పరామర్శిస్తున్న మంత్రి తానేటి వనిత

కాశియ్య కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్/కొవ్వూరు

పట్టణం 1వ వార్డు, శ్రీరామ కాలానికి చెందిన చొక్కా కాశియ్య కుటుంబ సభ్యులను రాష్ట్ర హోం మంత్రి, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శనివారం పరామర్శించారు. శ్రీరామ కాలనీకు చెందిన చొక్కా కాశియ్య (65) అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. హోం మంత్రి శనివారం కాశియ్య స్వగహానికి వెళ్లారు. మృతుడు కాశియ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాశియ్య మరణం తమకు, తమ పార్టీకి తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పిక్కి శ్రీనివాసు, యజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రులో మృతుల కుటుంబాలకు..

ప్రజాశక్తి-ఉండ్రాజవరం


మండలంలోని తాడిపర్రులో టిడిపి నాయకుల కుటుంబాల్లో ఇటీవల విషాద సంఘటనలు చోటు చేసుకున్నాయి. గ్రామంలో గెల్లి సూరిపండు తల్లి గెల్లి సత్యవతి, కరుటూరి కోటేశ్వరరావు పిన్నతల్లి కరుటూరి అనసూయమ్మ వివిధ కారణాల వల్ల మరణించారు. ఈ సందర్భంగా శనివారం నిడదవోలు టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ మృతుల కుటుంబాలను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి రాజానగరం

గత నెలలో కురిసిన అకాల వర్షాల వలన మామిడి, జీడిమామిడి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వెంటనే ప్రభుత్వం ఆదుకుని గిట్టుబాటు ధర కల్పించాలి జనసేన పార్టీ నాయకుడు బత్తుల బలరామకష్ణ అన్నారు. దీనిపై రాజానగరం గాంధీ బొమ్మ సెంటర్లో రైతులతో కలిసి ఆందోళన చేశారు. ధర్నా చేసి, మానవహారం నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. రైతులు పసుపులేటి గోవిందు నాతిపాం భావన్నారాయణ, సాంగులో పాండవులు, కెవికె రావు, గండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



జగనన్న సురక్ష పై శిక్షణ

ప్రజాశక్తి-గోకవరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సచివాలయం ఉద్యోగులకు గ్రామ వాలంటీర్లకు జగనన్న సురక్ష పై శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, ఎంపిటిసి తోలేటి రాంప్రసాద్ పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించి, వైసిపి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎంపిడిఒ పద్మజ్యోతి మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు మూడు రోజులు పాటు ప్రజలకు అందించే సేవలుపై అవగాహన కల్పిస్తామ న్నారు. గ్రామ వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. సచివాలయంలో సుమారు 5వందలు పైన సేవలు ఉన్నాయన్నారు. ఈ నెల 24తేదీ నుంచి గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను గుర్తించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులుతో చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నవరత్నాల్లో లబ్ధి చేకూరని వారిని గుర్తించి, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకునేందుకు ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం పట్ల సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జివిఎస్‌ఆర్‌కె.రాజు తెలిపారు. మండలంలోని 19 సచివాలయాలను రెండుగా విభజించి తహశీల్దార్ జి.కనకరాజు, మండల పరిషత్ అధికారి అధ్యక్షతన జూలై మొదటి తేదీ నుంచి లబ్ధిదారులకు కావాల్సిన పత్రాలు, ఇకెవైసిలు అందజేస్తాని ఎంపిడిఒ తెలిపారు. వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శులు, విఆర్‌ఒలు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీ సులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** జగనన్న సురక్ష పథకం విజయవంతం అయ్యేందుకు ప్రతి వాలంటీరు ఇంటింటికి వెళ్లి వారికి అందుతున్న కావలసిన సేవల వివరాలను తెలుసుకోవాలని ఎంపిడిఒ వెంకటరమణ సూచించారు. వేగేశ్వరపురం ఒకటి మరియు రెండు సచివాలయాల వద్ద శనివారం వాలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. డిటీ అహ్మద్, గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నాగాంజనేయులు వాలంటీర్లు పాల్గొన్నారు.



ఉండ్రాజవరంసమావేశంలోమాట్లాడుతున్న అధికారులు



గోకవరం సమావేశంలో మాట్లాడుతున్న వీరబాబు

జనసైనికుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-కడియం

వీరవరం గ్రామానికి చెందిన అంబటి వెంకట రమణ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును జెఎస్‌పి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కాకినాడలో శనివారం అందజేశారు. జనసేన క్రియాశీలక సభ్యుడైన వెంకటరమణ గతంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు. కార్యక్రమంలో జిల్లా జెఎస్‌పి అధ్యక్షులు కందుల దుర్గేష్, స్థానిక నాయకులు ఆదిమూలం సాయిబాబా, ముద్రగడ జమీ, గంథం వీరబాబు, ముద్రగడ సుధా, నల్లాకుల దుర్గబాబు, రుద్ర గణేష్, గాజుల రత్తయ్య పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులతో పవన్‌కల్యాన్

రహదారి భద్రతా కమిటీ సమావేశం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా స్థాయి రోడ్ భద్రతా కమిటీ సమావేశం శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జెసి ఎన్.తేజ్ భరత్ జాయింట్ మాట్లాడుతూ రహదారి భద్రతకు సంబంధించి సమావేశాలు నిర్వహించి, ప్రమాదాలు నివారణ కోసం చేపడు తున్న చర్యలు ప్రమాదాలను అరికట్టపోవడాన్ని గుర్తిస్తున్నామన్నారు.

నేరాలు ఘోరాలు

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొత్తపేట

కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు కొత్తపేట అదనపు ఎస్ఐ డి.శ్రీకాంత్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన నాతి శ్రీరాములు, తన భార్య లక్ష్మి ఇద్దరు కలిసి బైకుపై ముమ్మిడివరం తన బంధువుల ఇంటికి వెళ్లి శనివారం మధ్యాహ్నం తిరిగి తన ఇంటికి ఊబలంక వెళ్తుండగా రావులపాలెం నుండి కొత్తపేట వైపు గా వస్తున్న కారు అతి వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహకారంతో 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లగా మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీరాములు (50) మృతి చెందాడు. ఈ ఘటనపై భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బైకు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గండేపల్లి

బొర్రంపాలెం గ్రామానికి చెందిన గురుమాణికుల వెంకటరమణ తన బైకును ఈ నెల 12న తాను పనిచేసే పొలం పక్కన పార్క్ చేసి పని ముగించుకుని వచ్చి చూసేసరికి కనిపించలేదు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గాయపడిన వివాహిత మృతి

ప్రజాశక్తి-కాజులూరు

గాయపడి చికిత్స పొందుతూ కాజులూరు గ్రామానికి చెందిన చొల్లంగి లోవ కుమారి (35) మృతి చెందింది. గొల్లపాలెం పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం కాజులూరుకు చెందిన లోవ కుమారి కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతోంది. ఇటీవల ఆమెకు సర్జరీ జరిగింది. ఈ నెల 14న మంచం పైనుంచి కింద పడగా స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాటి నుండి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందిందని తెలిపారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ కేసును గొల్లపాలెం ఎస్ఐ తులసీ రామ్ దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ ఛార్జీల మోత.. కోతల వాత..

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యుత్ బిల్లులు మోత మోగుతున్నాయి. ట్రూ అప్, సర్ ఛార్జీలు తదితర పేర్లతో విద్యుత్ సంస్థలు యదేచ్ఛగా వసూళ్లు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసిన విషయం విదితమే. దీంతో బిల్లులు ఆకాశాన్నంటుతున్నాయి. సాధారణంగా ప్రతి నెలా రూ.900 నుంచి రూ.1000 చెల్లించే గృహ వినియోగదారులు రూ.1500కు పైగా బిల్లులు వస్తాయి. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, పరిశ్రమల యజమానులు ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందంటూ వాపోతున్నారు. మరో వైపు పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవటంతో విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. దీంతో పల్లెలతో మొదలైన విద్యుత్ కోతలు ప్రస్తుతం పట్టణాల్లోనూ ఎడా పెడా అమలవుతోంది. దీంతో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ఆక్వా రంగానికి విద్యుత్ కోతలు శాపంగా మారాయి. చేపలు, రొయ్యలను సంరక్షించుకునేందుకు అప్పులు చెల్లించి డీజిల్ మోటార్లతో ఏరియేటర్లతో ఆక్సిజన్ అందిస్తున్నామంటూ నిర్వాహకులు వాపోతున్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సరఫరా అందించటంలో పాలకులకు చిత్తశుద్ధి కొరవడిందని, బిల్లుల వసూళ్ల పేరుతో వినియోగదారుల గొళ్లుడిపేయటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రహదారులు రక్త సిక్తం...

జాతీయ రహదారులు అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరణ తమ హయాంలోనూ జరుగుతోందంటూ ప్రకటనలు గుప్పిస్తున్న కేంద్ర ప్రభుత్వ డొల్లతనానికి రోడ్డు ప్రమాదాలు దర్పణం పడుతున్నాయి. జిల్లాలో అనేక రహదారులు రక్త సిక్తంగా మారుతున్నాయి. గత వారంలో ఆత్రేయపురం, పోలవరం, చాగల్లు ప్రాంతాలకు చెందిన ఒక కుటుంబం నల్లజర్ల హైవేపై రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విదితమే. ఈ ఘటనలో రోడ్డుపై లారీ నిలిపిన డ్రైవరును నిందితుడిగా చేరుస్తూ పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవటం పలు విమర్శలకు దారి తీస్తోంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 50కి పైగా బ్లాక్ స్పాట్‌లు ఉన్నట్లు అధికార యంత్రాంగం చెపుతోంది. ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు శూన్యమని జరుగుతున్న ప్రమాదాలు దర్పణం పడుతోంది. హైవే పెట్రోలింగ్ వ్యవస్థ అలంకార ప్రాయంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జాతీయ రహదారులకు సమీపంలో డ్రైవర్లకు విశ్రాంత గదులు, మరుగుదొడ్ల నిర్మాణం వంటివి పూర్తిగా నేతి బీర చందంలా మారాయి. ఫలితంగా భారీ వాహనాలు రోడ్లకు ఇరువైపులా పార్కింగ్ చేసి డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవటం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు కళ్లు తెరిచి ప్రమాదాల నియంత్రణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

ఉలిక్కి పడిన తిరుమల పాలెం

పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం నానాటికి కొరవడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాలు, ఘోరాలు ఇటీవల కాలంలో ఎక్కువైన విషయం విదితమే. మరో వైపు ఉమ్మడి జిల్లాల్లో జిల్లా కేంద్రాలు నేరగాళ్లకు అడ్డాగా మారిపోయాయనే విమర్శలు లేకపోలేదు. ఈ దుస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సిన పోలీసులు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా గోకవరం మండలం తిరుమలపాలెంలో జరిగిన ఘటన ఓ ఉదాహరణగా చెప్పొచ్చు. అంబేద్కర్ విగ్రహం తొలగింపు నేపథ్యంలో అక్కడ జరిగిన ఘటనను నియంత్రించేందుకు పోలీసులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళలు, చిన్నారులను సైతం విచక్షణ రహితంగా దాడి చేశారని దళిత స్థానికులు చెబుతున్నారు. గత నాలుగు రోజులుగా బాధితులు ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకోవటం తీవ్రతకు దర్పణం పడుతోంది. పోలీసు వ్యవస్థ ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సూచిస్తున్నాయి.

జనసైనికులలో నూతనోత్సాహం కలిగేనా..?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటన ఆ పార్టీ శ్రేణులలో ఉత్సాహంతో పాటు నిరుత్సాహం కూడా నింపిందనే అభిప్రాయం ఆ పార్టీ శ్రేణులలో వ్యక్తమవుతోంది. నిర్బంధాలను దాటుకుని పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతోంది. ఈ యాత్రలో జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా కార్యకర్తలను ఆ పార్టీ తరలించింది. ఈ యాత్ర సందర్భంగా తమ అధినేతను కలిసి మాట్లాడవచ్చనే కార్యకర్తల ఆశలపై ముఖ్యనేతలు నీళ్లు చల్లినట్లు తెలుస్తోంది. కొంత మంది నియోజక వర్గ నేతలకు సైతం అధినేతను కలిసే అవకాశం లభించకపోవటం విమర్శలకు దారి తీస్తోంది.

యానాం వార్తలు

గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - యానాం


వీరాస్వామిని కాపాడి తీసుకొస్తున్న మత్స్యకారులు

యానాం జిఎంసి బాలయోగి వారధి పై నుంచి శనివారం ఒక వ్యక్తి గౌతమి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చెక్కల అరుణ్ కుమార్ అనే వ్యక్తి చూసి వారధి సమీపంలో బోట్లు రిపేర్ చేసుకుంటున్న మత్స్య కారులకు చెప్పగా నదిలోకి బోటు వేసుకుని వెళ్లి ఆ వ్యక్తిని కాపాడి ఒడ్డుకు చేర్చారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. కాజులూరు గ్రామానికి చెందిన వెలుగుబంట్ల వీరాస్వామిగా గుర్తించారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

26 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పోలీస్ రిక్రూట్మెంట్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు పరిశీలిస్తామని పుదుచ్చేరి పోలీస్ శాఖ ఉన్నతాధికారి ఎస్.కుబేర శివకుమరన్ ప్రకటనలో పేర్కొన్నారు. పుదుచ్చేరి గోరిమేడు పోలీస్ శిక్షణ స్కూల్‌కు అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, పిఇటి అడ్మిట్ కార్డు, రాతపరీక్ష హాల్ టికెట్ తీసుకురావాలన్నారు.

సమీకృత వ్యవసాయ విధానంతో మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు


పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సమీకత వ్యవసాయ విధానంతో పలు పంటలు సాగు చేయడం మేలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ తెలిపారు. మండలంలోని చొల్లంగిలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతు నూకరాజు చేపట్టిన సమీకత వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతూ ఈ విధానాన్ని అమలు చేస్తే వరితో పాటు ఇతర పంటల దిగుబడితో ఆర్థికంగా రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ విధానంలో మొత్తం విస్తీర్ణం ఎకరా 50 సెంట్లకు, 80 సెంట్లలో వరి సాగు (బ్లాక్ రైస్), 20 సెంట్లలో చేపల పెంపకం (కొర్రమీను రకం, గడ్డి చేప, శీలావతి, బాతుల పెంపకం), 10 సెంట్లలో కాలువపై నాటు కోళ్ల పెంపకం, 20 సెంట్లలో కూరగాయల సాగు, ఆకుకూరల సాగు చుట్టూ గట్లపై వివిధ రకాల కరివేపాకు, మునగ, తీపి మొక్కజొన్న, అరటి, బంతి మొదలగునవి, తీగ జాతి పొట్ల, ఆనప, బీర వంటి సాగు, తీగలపై సాగు చేసుకోవచ్చు. 20 సెంట్లు భూమిలో గొర్రెల పెంపకం గడ్డి జాతి పెంపకం చేపట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కడప సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాబూరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్.ప్రశాంతి, పద్మజ, వ్యవసాయ అనుబంధ రంగాల సహాయకులు, ఉప సర్పంచ్ స్వర్ణ రాజు, నాయకులు లక్ష్మీనారాయణ, అభ్యుదయ రైతులు స్వర్ణ శ్రీను, శ్రీపాదం సత్యనారాయణ, గండి శ్రీను, స్వర్ణ చెల్లయ్య, బొబ్బర అప్పారావు పాల్గొన్నారు.

వాడపల్లిలో పోటెత్తిన యాత్రికలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి ఎంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. ఉదయాన్నే వేకువ జామున స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తలెత్తకుండా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజు సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ యాత్రికులు పలు ఇబ్బందులు గురయ్యారు. వచ్చిన యాత్రికులకు అన్నదానం నిర్వహించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్‌టిసి పలు జిల్లాల నుంచి బస్సులు నడిపారు. సిఐ రజిని కుమార్, ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొత్తపేట మందపల్లి గ్రామంలో వేంచేసియున్న మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానం నందు శనివారం శని అమావాస్య సందర్భంగా భక్తులు చెప్తారు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నట్లు కార్యనిర్వహణ అధికారి సింగం రాధా తెలిపారు. తెల్లవారుజాము నుంచి యాత్రికలు 848 స్వామి వారికి తైలాభిషేకములు జరిపించుకున్నారని అన్నారు. తైలాభిషేకములు మరియు వివిధ ప్రత్యక్ష సేవల ద్వారా రూ.1,33,118 సమకూరిందని అన్నారు. స్వామి వారి అన్నప్రసాదానికి విరాళములు నిమిత్తం రూ.16,624 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పాలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎంఎల్‌సి బొమ్మి ఇశ్రాయేల్ అన్నారు. పడమరఖండ్రికలో శనివారం ఓ ఫంక్షన్‌కు హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ చరిత్రలో ఎస్‌సిలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండపేట ఎఎంసి డైరెక్టర్ పలివెల సుధాకర్, తాతపూడి రాజేష్, పలివెల మధు తదితరులు, పాల్గొన్నారు.

Before The Hon'ble Court Of The Deputy Registrar Cum Officer On Special Deputy The District Co-Operative Central Bank :: Kakinada
A.R.C.No. 1/2003-2004
Between:
The District Co-Operative Central Bank Ltd., Kakinada, Represented by its C.E.O., Kakinada. ***...Plaintiff***
AND
U.V.Ramana and 10 Others ***...Defendants***
D-4: M/s. Ashoka Industries, Represented by its Managing Partner G.Ashok Reddy, S/o. Bapiraju, Anaparthi.
D-5: Smt. Nallamilli Lakshmi @ Sathi Lakshi, W/o. Venkata Reddy, Anaparthi.
D-7: M/s. Satyanarayana Industries, Represented by its Managing Partner T.Satyanarayana Reddy, S/o. Ramareddy, Anaparthi.
పై నెంబరు దావాలో డి4, డి5 మరియు డి7 ప్రతివాదులకు దావా సమన్లు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది.23-06-2023కి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 11:00 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమకు గల అక్షేపణలు దాఖలు చేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
KAMBALA SRIDHAR
Advocate & Notary,
కాకినాడ, Kakinada.
16-6-23. Cell: 9848236363

జూలై 1 నుంచి గ్రహణంమొర్రి చికిత్సలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్



వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

చిన్నారులు, యువకులకు 'మిషన్ స్మైల్' పేరిట ఉచిత గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సలను జూలై 1నుండి 4వ తేదీ వరకు చేస్తున్నట్లు డిఎంఇ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహం, సూపరిండెంట్ డాక్టర్ హేమలత దేవి తెలిపారు. శనివారం కాకినాడ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు విజయవాడ, విజయనగరం, విశాఖపట్నంలో మిషన్ల ద్వారా ఇంతవరకు ఆంధ్రప్రదేశ్లో 520 మించి రోగులతో మొత్తం రాష్ట్రంలో 1200కు మించి శస్త్ర చికిత్సలు చేశారని చెప్పారు. జూలై 1వ తేదీన సుమారు 70-80 మంది రోగులు ప్రాథమిక పరీక్షల నిమిత్తం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అనంతరం జూలై 2 నుండి 4 వరకు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు జరుగుతున్నారు. నాలుగు రోజులలో నిర్వహించే సమగ్ర గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సల శిబిరం (మిషన్) ద్వారా ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీషియాలజీ, పిడియాట్రిక్స్, డెంటిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్, పేథాలజీ, నర్సింగ్ వంటి విభాగాల్లో దేశానికి చెందిన వైద్య నిపుణులతో సుమారు 50 మందికి మించి శస్త్ర చికిత్స అందిస్తామని తెలిపారు. ముత్తూట్ పప్పాచన్ ఫౌండేషన్ (ఎంపిఎఫ్) అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తోందన్నారు. రోగులకు ఉచిత రవాణా సదుపాయం, ఆహారం, నివాసం, వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు అందించనున్నట్లు వెల్లడించారు. శస్త్ర చికిత్స అనంతరం రోగులకు ఉచిత శస్త్ర చికిత్సానంతర సదుపాయాలు కల్పింస్తారని, కాకినాడకు దగ్గరగా ఉన్న జిల్లాలలో సుమారు 35-40 మంది రోగులకు ఆసుపత్రి వర్గాలు గుర్తించామని నరసింహం, హేమలతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జోనల్ హెడ్ మణి కిరణ్, నేషనల్ ప్రోగ్రాం హెడ్ రెహమాన్, వైద్యులు రత్న భూషణ్, విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం జనుపల్లె గ్రామం నందు నూతనంగా రూ.40 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనమును శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 392/2022 in O.S.No. 97/2021
బిట్వీన్:
వీరంరెడ్డి అమ్మాజి ***...పిటీషనరు /వాది***
మరియు
సామిరెడ్డి సూర్యకాంతం (డైడ్) అండ్ అథర్స్
...రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
15వ రెస్పాండెంటు: గాబు లక్ష్మి, భర్త: వీరబాబు, వయస్సు 32 సం॥లు, డో.నెం. 4-187, ఎండపల్లి గ్రామం, యు.కొత్తపల్లి మండలం, P.J.P.J.C.J.C. Lits.
పై నెంబరు గల కేసులో పై తెలిపిన కోర్టులో మీరు 15వ రెస్పాండెంటు అయి ఉన్నారు. కావున శ్రీకోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.23-06-2023వ తేదీన పై కోర్టులో మీకు వాయిదా అయి ఉన్నది.** కావున ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని వచ్చి మీకు ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలుపగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.
(ఇది శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ప్రచురించబడింది)
వాయిదా తేదీ: 23-06-2023
సిహెచ్.యన్.వి.యస్.వి.ప్రసాద శర్మ
అడ్వకేట్, పిఠాపురం. సెల్: 88852 56972

వీవర్స్‌కాలనీల్లో మినరల్ వాటర్ పంపిణీ


వాటర్ క్యాన్స్ పంపిణీ చేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-మామిడికుదురు

మొగలికుదురులో వీవర్స్ కాలనీలో 70 కుటుంబాలకు బద్దె జయప్రకాష్ చిట్టూరి వెంకటరమణ, ఇనుమర్తి మోహనరావు, 20 లీటర్ల వాటర్ టిన్నులు 70 అందించి మానవతా దక్పథం చాటుకున్నారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో తాగునీటి కోసం అవస్థలు పడుతున్న విషయాన్ని అంకం నాగ పల్లేశ్వరరావు స్నేహితుల ద్వారా వారికి తెలియపరచడంతో వారు స్పందించారు. మరో మూడు రోజులపాటు ఇదే విధంగా వాటర్ టిన్నులు అందించనున్నారు. వారికి దేవాంగ సంఘం మరియు వీవర్స్ కాలనీ ఎస్‌సి, ఎస్‌టి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల హెచ్ఎం మీనా మాధురి సూచించారు. యువజన సర్వీసుల శాఖ, సెట్రాజ్ ఆధ్వర్యాన పాఠశాలలో శనివారం వ్యక్తిత్వ వికాసం, విద్యా ఉద్యోగావకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మీనా మాధురీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే కెరీర్ పైన దష్టి సాధించడానికి స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవడానికి, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు పొందడానికి కెరీర్ గైడెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ ఎ.సత్య శిరీష ఆధ్వర్యాన యువతీయువకులకు వ్యక్తిత్వ వికాసం, విద్యా ఉద్యోగ అవకాశములపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ మేనేజర్ కెఎస్‌వి.కాశీవిశ్వేశ్వరరావు, యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ వి.సూర్యనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ కె.గౌతమ్ పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్


భోజనాన్ని రుచి చూస్తున్నఎంఇఒ

సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఇఒ వై.శివరామకష్ణయ్య శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో కలిసి భోజన పదార్థాలను రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ఎంతోను, ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ సభ్యులతోను మాట్లాడుతూ విద్యార్థులు రుచికరంగా తినే విధంగా మధ్యాహ్నం భోజనం ఉండేలా చూడాలన్నారు. ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు భోజనాన్ని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూ వివరాలను అందరికీ కనిపించే విధంగా బయట ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ సభ్యులు ఏదైనా పని ఉండి సెలవు పెట్టాల్సి వస్తే ముందుగా సంబంధిత పాఠశాల హెచ్ఎంలకు సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంట పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

మార్కెట్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి రామచంద్రపురం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పురపాలక సంఘం 12వ సచివాలయం పరిధిలోని 25వ వార్డులో గడప..గడపకూ కార్యక్రమంలో పలువురు మార్కెట్లో అసౌకర్యాల గురించి మంత్రి వేణుదష్టికి తీసుకువచ్చారు. 25వ వార్డులో ఉన్న మార్కెట్‌ను సందర్శించి అక్కడ సమస్యలను స్థానిక వర్తకులు నుండి అడిగి తెలుసుకున్న మంత్రి మార్కెట్లో మౌలిక సదుపాయాల కల్పన చేయాలని షాపుల్లో చేపట్టవలసిన మరమ్మతు పనులు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ కె.శ్రీకాంత్ రెడ్డికు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం కమిషనర్ కే. శ్రీకాంత్ రెడ్డి , 25వ వార్డు కౌన్సిలర్ కోటిపల్లి లక్ష్మీ శివాజీ ఇతర కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

దస్తావేజు పోయినది
కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ కాపురస్తులు గోపి (లేటు) నారాయణ మూర్తి గారి భార్య **గోపి మణి** గారు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,
నా యొక్క ఆస్థికి సంబందించిన (భూమి) అనగా నా భర్త గారు పేరున గల కిర్లంపూడి మండలం, వేలంక పంచాయితీ, వేలంక గ్రామం తాలూకు జిరాయితీ మెర్క సర్వే నెం. 111/1రు, య.1-21 సెంట్లు భూమికి సంబంధించిన ది.09-04-2001వ తేదీన ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్టు ఆఫీసులో రిజిష్టీ కాబడిన **దస్తావేజు నెం.540/2001** ను ది.10-06-2023 వ తేదీన మా ఇంటి నుండి మా బంధువుల ఇంటికి కాకినాడలో గల జగన్నాయక్‌పూర్ వెళ్ళుచుండగా ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.
గోపి మణి భర్త: (లేటు) నారాయణమూర్తి,
డో.నెం.21-2-10, ఇమ్మంది వారి వీధి,
సాలిపేట, కాకినాడ అర్బన్ మండలం,
కాకినాడ. సెల్: 81870 61796

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 393/2022 in O.S.No. 97/2021
బిట్వీన్:
వీరంరెడ్డి అమ్మాజి ***...పిటీషనరు /వాది***
మరియు
సామిరెడ్డి సూర్యకాంతం (డైడ్) అండ్ అథర్స్
...రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
15వ రెస్పాండెంటు: గాబు లక్ష్మి, భర్త: వీరబాబు, వయస్సు 32 సం॥లు, డో.నెం. 4-187, ఎండపల్లి గ్రామం, యు.కొత్తపల్లి మండలం, P.J.P.J.C.J.C. Lits.
పై నెంబరు గల కేసులో పై తెలిపిన కోర్టులో మీరు 15వ రెస్పాండెంటు అయి ఉన్నారు. కావున శ్రీకోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.23-06-2023వ తేదీన పై కోర్టులో మీకు వాయిదా అయి ఉన్నది.** కావున ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని వచ్చి మీకు ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలుపగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.
(ఇది శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ప్రచురించబడింది)
వాయిదా తేదీ: 23-06-2023
సిహెచ్.యన్.వి.యస్.వి.ప్రసాద శర్మ
అడ్వకేట్, పిఠాపురం. సెల్: 88852 56972


మహిళలు సహకార సంఘాలుగా ఏర్పడాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహిళా డైరీ సహకార సంఘాలుగా ఏర్పడి మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. వాడపల్లిలో శనివారం సర్పంచ్ పోచిరాజు బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువలో భాగముగా పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండే గ్రామాల్లో మహిళా డైరీ సహకార సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు పాల ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధర రావటానికి మహిళా పాడి రైతుల నుండి వారిలో 12 మందిని ఎంపిక చేస్తామన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశములో ఎంపిటిసి సభ్యులు ఏపుగంటి వీరరాఘవులు, పశువైద్యాధికారి, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామిని దర్శించుకున్న సివిల్ జడ్జి

ప్రజాశక్తి - మామిడికుదురు


ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి

అప్పనపల్లి బాల బాలాజీ స్వామిని రాజోలు జూనియర్ సివిల్ జడ్జి కె.హిమ బిందు కుటుంబ సభ్యులతో కలసి శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి. మాధవి తెలిపారు. శనివారం స్వామి వారి దేవస్థానం నకు వివిధ టిక్కెట్లు విక్రయాల ద్వారా రూ.లక్ష 61వేల 197, మరియు నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.50వేల 600 మొత్తం రూ.2,11, 805 ఆదాయం వచ్చిందన్నారు. 3096 మంది యాత్రికులు స్వామివారిని దర్శించుకోగా 2,471 మంది అన్నప్రసాదం స్వీకరించారని ఆలయ ఎసి తెలిపారు. ఆలయ చైర్మన్ చిత్తూరు రామకృష్ణ మరియు సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయితీ రాజ్ శాఖ, మండల ప్రజా పరిషత్, కె.గంగవరం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
వేలం-కమ్-టెండరు ప్రకటన నెం.ఎస్/02/2022, ది.వి.15-06-2023

1) మండల ప్రజా పరిషత్, కె.గంగవరం మండలం పరిధి నందలి కోటిపల్లి రేవు వేలం-కమ్-టెండరు ప్రకటన 2023-2024 ఆర్థిక సం॥నకు కనిష్ట ధర రూ.68,12,300/-లు (ది.వి.01-04-2023 నుండి ది.వి.31-03-2024 వరకూ పన్నెండు నెలలు)

2) టెండరు షెడ్యూల్ కొరకు దరఖాస్తులు స్వీకరించు తేదీ	:26-06-2023 సా॥గం॥05:00 ని॥ల వరకూ
3) టెండరు షెడ్యూల్ ఇచ్చు తేదీ	:27-06-2023 సా॥గం॥05:00 ని॥ల వరకూ
4) ధరావత్తు సొమ్ము	:రూ.13,62,460/- (20% In Solveny Amount)
5) సీల్డ్ టెండర్లు స్వీకరణ తేదీ	:28-06-2023 మ॥గం॥12:00 ని॥ల వరకూ
6) బహిరంగ వేలము నిర్వహించు తేదీ & సమయము	:28-06-2023 మ॥గం॥02:00 ని॥ల నుండి
7) సీల్డు టెండరులు తెరుచు తేదీ & సమయము	:28-06-2023 న బహిరంగ వేలం ముగిసిన పిదప సీల్డు టెండరు తెరవబడును.
8) బహిరంగ వేలము జరుగు స్థలము	:మండల ప్రజా పరిషత్ కార్యాలయము, కె.గంగవరం మండలం.
9) సాల్వెన్సీ మొత్తము	:రూ.68,12,300/-
10) సంబంధిత అధికారి వారి కార్యాలయము వివరములు (నోట్: పూర్తి వివరములు కొరకు కార్యాలయపు పని దినములలో సంప్రదించగలరు)	:శ్రీ.ఎన్.శ్రీనివాసరావు, M.Sc., మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, కె.గంగవరం. ఫోన్ నెం.: 08857-255430

11) జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, కాకినాడ వారి సూచనల మేరకు హెచ్చుపాట పై 18% సర్వీసు టాక్స్ వసూలు చేయబడును.

సం/- **యన్.శ్రీనివాసరావు,** మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, కె.గంగవరం మండలం.